ప్రజాశక్తి
ఆదివారం 31 డిసెంబర్ 2023 5
కర్నూలు



సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుండే చేయాల్సిన విధులను నిర్వర్తించాలని ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, నోడల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలని, ఇందులో భాగంగా ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఉన్న 2186 పోలింగ్ కేంద్రాలలో ఎఎంఎఫ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగు నీరు, మరుగు దొడ్లు, విద్యుత్, ర్యాంపు తదితర సౌకర్యాలు ఉండాలన్నారు. వికలాంగులు ఎవరి సహాయం లేకుండా సొంతంగా వీల్ చైర్ లో వెళ్లగలిగేలా ర్యాంపు లు ఉండాలన్నారు.. అన్ని సదుపాయాలు ఉండేలా తనిఖీ చేసి జనవరి 2వ తేది నాటికి అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా అని, అదే విధంగా సెక్టోరల్ ఆఫీసర్లు కూడా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వారి సంతకాలతో కూడిన కాపీలను పొంది జనవరి 5వతేదిలోపు నివేదికను తమకు అందజేయాలన్నారు. నాడు నేడు కింద పనులు జరుగుతున్న పాఠశాలల్లో ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చి ఫిబ్రవరి 15వ తేదిలోపు పనులు పూర్తి చేయాలని అన్ని కార్యనిర్వాహక సంస్థలకు (ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను) జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్‌కు సంబంధించి వీలైనంత వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన భవన సముదాయాలలో మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద సంఖ్యలో బస్సులు, ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించేందుకు అనువుగా ఉండే విధంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ ఇఆర్ఓలను ఆదేశించారు.రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లు అన్నీ రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. స్వీప్‌లో భాగంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రచారం చేయడంతో పాటు అందుకు సంబంధించి వీడియోల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, అదనపు ఎస్పీ టి.సర్కార్, డిఆర్ఒ మధుసూదన్ రావు, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన

2023 సాగిందిలా...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మరికొన్ని గంటల్లో 2023 సంవత్సరం ముగియనుంది. 2024 సంవత్సరం ప్రారంభం కానుంది. ఈ ఏడాదిలో ఎన్నో కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా జరిగాయి. ఏడాది ముగియనున్న సందర్భంగా కొన్ని ముఖ్యమైన ఘటనలను గుర్తుచేసుకుందాం...



డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ : కర్నూలు వేదికగా డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ నిర్వహించారు. కర్నూలు నగరంలోని మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో ఈ మహాసభను నిర్వహించారు. ప్రారంభం సందర్భంగా తొలి రోజు సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామటాకీస్, మౌర్యా ఇన్ కూడలి, రాజ్ విహార్ కూడలి మీదుగా ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రతినిధుల సభ నిర్వహించారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. చివరి రోజు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పాదయాత్ర : కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 7 వరకూ పాదయాత్ర చేపట్టారు. ఆదోని నుంచి కర్నూలు వరకూ ఈ పాదయాత్ర సాగింది. ఐదు రోజుల పాటు సాగిన ఈ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పట్టారు. చివరి రోజు కర్నూలులో పాదయాత్ర సాగింది. బళ్లారి చౌరస్తా నుంచి కర్నూలు కలెక్టరేట్ వరకూ భారీ పాదయాత్ర నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద మహా ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నాలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పాల్గొని మాట్లాడారు.

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ : కెవిపిఎస్ రాష్ట్ర మహాసభకు కర్నూలు వేదికైంది. కర్నూలు నగరంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ నిర్వహించారు. ప్రారంభం సందర్భంగా తొలి రోజు సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామటాకీస్, మౌర్యా ఇన్ కూడలి, రాజ్ విహార్ కూడలి మీదుగా ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రతినిధుల సభ నిర్వహించారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. చివరి రోజు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.

ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సాగింది. ఆదోని నుంచి ప్రారంభమైన బస్సుయాత్ర తొలి రోజు కర్నూలు జిల్లాలో సాగింది. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే హాజరై ఈ బస్సుయాత్రను ప్రారంభించారు. తొలి రోజు ఆదోని, ఆలూరు, పత్తికొండ, కోడుమూరు మీదుగా కర్నూలు వరకూ సాగింది. రెండో రోజు కర్నూలు నుంచి ప్రారంభమైన పాదయాత్ర నందికొట్కూరు, ఆత్మకూరు, నంద్యాల మీదుగా కడప జిల్లాలోకి ప్రవేశించింది.

అట్టహాసంగా కర్నూలు బాలోత్సవం : కర్నూలు నగరంలో ఫిబ్రవరిలో కర్నూలు బాలోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. కర్నూలు నగర శివార్లలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాల వేదికైంది. రెండు రోజుల పాటు ఈ బాలల పండుగ సాగింది. విద్యార్థులకు నృత్యం, పాటల పోటీలు, వక్తృత్వ, వ్యాస రచన పోటీలను, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ వంటి అంశాల్లో పోటీలను నిర్వహించారు. విజేతలకు మొమెంటోలను ప్రదానం చేశారు.

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు : కర్నూలు నగరంలో డిసెంబర్ 15, 16, 17 తేదీల్లో అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. జాతీయ కౌన్సిల్ సమావేశాల ప్రారంభం సందర్భంగా తొలి రోజు సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామటాకీస్, మౌర్యా ఇన్ కూడలి, రాజ్ విహార్ కూడలి మీదుగా ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. తొలి రోజు పతాకావిష్కరణ, అధ్యక్షోపన్యాసాన్ని ఎఐకెఎస్ అఖిల భారత అధ్యక్షులు అశోక్ ధావలే చేశారు. కార్యదర్శి నివేదికను ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ప్రవేశపెట్టగా దానిపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు.

సిఎంకు పోస్ట్‌కార్డులు పంపి నిరసన

19వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

గత 19 రోజుల నుంచి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా నేడు కర్నూలులో 600 మంది అంగన్వాడీలు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ కార్డులు రాసి నిరసన తెలిపారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఉప కార్యదర్శి టి .రామాంజనేయులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకరప్ప, విజయ్ కుమార్ లు నాయకత్వం వహించారు. మునెప్ప మాట్లాడుతూ అంగన్వాడీలో 19 రోజులుగా సమ్మె చేస్తున్న వైసిపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అంగన్వాడీ ఉద్యమాన్ని అబాసుపాలు చేయడానికి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు మాట్లాడుతూ అంగనవాడీ కార్యకర్తలను వైసిపి ఎమ్మెల్యేలు చులకనగా మాట్లాడుతున్నారని, ఇలాగే కొనసాగితే మూడు నెలలు తర్వాత అంగన్వాడీలు కూడా వైసిపికితగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అన్నిరకాల ధరలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే డబ్బులు లేవనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎంత ఇబ్బందులు పెట్టినా న్యాయం జరిగే వరకు అంగన్వాడీ ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈరోజు అంగన్వాడి సమ్మెకు మద్దతుగా ఎపిడబ్ల్యుజె జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఐజెయు నాయకులు కొండప్ప, నాగరాజు, పిఒపి రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, మాణిక్యం, మన రాజ్యం పార్టీ జిల్లా కన్వీనర్ మద్దతు తెలిపారు. అంగన్వాడీ నాయకులు రుక్మిణి, రేణుక,వరలక్ష్మి భాగ్య, సరస్వతి, మంజుల తదితరులు నాయకత్వం వహించారు. **పత్తికొండ :** అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ , సిఐటియు జిల్లా నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శోభ కాంతమ్మ, పద్మజ, లలిత ,సుజాత పాల్గొన్నారు.



పోస్టు కార్డుతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

కళ్ళకు గంతలతో ఆందోళన

11 వ రోజుకు ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

సమగ్ర శిక్ష కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ నిరవధిక సమ్మె కర్నూలు జిల్లా విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న అన్ని మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం 11వ రోజు శనివారం వినూత్నంగా కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు జె.నాగేశ్వరరావు, సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రాజు, కార్యదర్శులు రంగన్న , జిల్లా నాయకులు రఫీ, భాస్కర్, శంకర్ రమణ, వెంకట్ రాముడు, మధు మోహన్, కెజిబివి నాయకులు నాగరత్నమ్మ పాల్గొన్నారు. ఈ నెల 31 వరకు వివిధ రూపాల్లో నిరసనలు, మాస్ ర్యాలీలు కొనసాగుతాయన్నారు. ప్రదర్శనకు ఉపాధ్యాయ సంఘాలు హాజరవుతారని, ప్రదర్శన జయప్రదం కోసం ఎస్ఎస్ఏ ఉద్యోగులందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.



కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న దృశ్యం

సమ్మె బాట...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా పలు రంగాలకు చెందిన ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. గత కొన్ని రోజు లుగా నిరవధిక సమ్మెలను కొనసాగిస్తున్నారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, గ్రాడ్యుటి ఇవ్వాలని, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టిక ఆహారంఇవ్వడం కొరకు అదనపు నిధులుకేటాయించాలని అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. 19 రోజులుగా అనేక రూపాలలో నిరసనలు తెలియ జేస్తున్నారు. వంటావార్పు, ఒంటికాలిపై నిలబడి, మెడకు ఉరితాళ్లు బిగించుకున్నట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మానవహారాలు, పొర్లుదండాలు, మోకాళ్లపై నిలబడి వివిధ రూపాల్లో నిరసన తెలియజేశారు. ఎంపి, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడి ంచారు. విగ్రహాలకు, దున్నపోతులకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రభుత్వం స్పందిం చకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరి స్తున్నారు. అంగన్‌వాడీలకు టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన పార్టీలు, కార్మిక, రైతు, ప్రజా సంఘాలు, ఎపిడబ్ల్యూజెఎఫ్ మద్దతు తెలిపాయి. న్యాయమైన కోరికలను సాధించుకునేంత వరకూ పోరాటం సాగించాలని, మీ వెంట మేముంటామని భరోసా నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్‌ఎస్–ఎలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. నిరవధిక సమ్మెలో ఉద్యోగులు ఎంటిఎస్ ఇచ్చిన మూడు జిఒలను అమలు చేయాలని, 62 సంవత్సరాలు సర్వీసు కొనసాగించాలని, మెటర్నిటీ లీవులతో కూడిన వేతనాలు, రూ.26 వేల కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్నారు. తమ సమస్య లను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు మున్సిపల్ కార్మికుల సమ్మెతో పురపాలికల్లో వీధులు చెత్తమయంగా మారుతున్నాయి. ఎపి భూ యాజమాన్యం హక్కు చట్టం జిఒ నెంబర్ 512ను వెంటనే రద్దు చేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో జరుగుతున్న రిలే దీక్షలు 20 రోజులుగా కొనసాగిస్తున్నారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇప్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని క్లాప్ డ్రైవర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలు చేస్తున్నారు. వివిధ రూపాల్లో నిరసన తెలిపారు.

పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు : అధికార పార్టీ నేతల అండదండలతో అక్రమ వెంచర్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలు గాలికి వదిలేసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన కుడా (కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ) అధికా రులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నామమాత్రపు తనిఖీలతో మమ అనిపిం చేస్తున్నారు. కుడాను 2017లో ఏర్పాటు చేశారు. దీని పరిధి .15,306 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. కుడా పరిధిలో వెంచర్లు వేయాలంటే తప్పనిసరిగా నిబంధనలు పాటి ంచాల్సి ఉంటుంది. దీనిని ఎవరూ పాటించడం లేదు. కర్నూలు శివారు ప్రాంతంలో గతంలో అధికారులు తనిఖీ చేసి వంద వరకు అక్రమ వెంచర్లు ఉన్నట్లు గుర్తించారు. నంద్యాల పరిధిలో 88, ఎమ్మిగనూరు 70, ఆదోని 10, బేతంచర్ల 21, నందికొట్కూరు 12, ఆళ్లగడ్డ 25, గూడూరు పట్టణ పరిధిలో ఎనిమిది వరకు అనుమతి లేని వెంచర్లు ఉన్నట్లు తేల్చారు. వీటి విస్తీర్ణం పది వేల ఎకరాలకు పైగా ఉన్నట్లు అంచనా.

అవీ..ఇవీ..అన్నీ... : జిల్లా వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు, పలు కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. జగనన్న విద్యా కానుక మొత్తాన్ని ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది.



ఐలు కేంద్ర కమిటీ సభ్యునిగా కెంగార కుమార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జాతీయ స్థాయిలో న్యాయ వ్యవస్థ పరిరక్షణ, న్యాయవాదుల సమస్యలు పై పనిచేసే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కేంద్ర కమిటీ సభ్యులుగా కెంగారా కుమార్ మరోసారి ఎన్నికయ్యారు. పశ్చిమ బెంగాల్ లోని హౌరా నగరంలో ఈనెల 28,29,30 తేదీలలో 14వ ఆల్ ఇండియా లాయర్స్ యూ నియన్ జాతీయ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలో కెంగార కుమారును కేంద్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తి లో వున్న కెంగారా కుమార్ ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్రకోశాధికారిగా వున్నారు. మూడోసారి కేంద్ర కమిటీ లోకి కెంగారా కుమార్ ఎన్నికవడం పట్ల జిల్లాలోని పలువురు అడ్వకేట్లు హర్షం వ్యక్తం చేశారు



ఇవిఎం గోడౌన్లను పరిశీలించిన డిఆర్ఒ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇవిఎం గోడౌన్ లను జిల్లా రెవిన్యూఅధికారి కె.మధుసూదన్‌రావు పరిశీలించారు. డిఆర్ఒ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని ఇవిఎం గోడౌన్‌లను ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పరిశీలిస్తున్నామన్నారు. అందులో భాగంగా శనివారం ఈవిఎం గోడౌన్ లను పరిశీలించామని తెలిపారు. ఎన్నికల సూపరింటెన్ డెంట్ మురళి, ఎలక్షన్స్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆడుదాం ఆంధ్ర క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులు

ఆడుదాం ఆంధ్ర విజయవంతం

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని ముడుమాల గ్రామంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం శనివారం విజయవంతమైందని మండల ఇఒఆర్‌డి సందీప్, ఎంపిడిఒలు తహసీల్దార్ శేషఫణిలు పేర్కొన్నారు. ఆయా క్రీడలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి అభినందనలు తెలిపారు. ఆటలు ఉల్లాసాన్నిస్తాయని ఆడుదాం ఆంధ్రలో పాల్గొని క్రీడా అవార్డులు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కూడా పాల్గొన్నారు.

అంగన్వాడీ, మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

-నూతన సంవత్సర వేడుకలకు దూరం
-ఎపి ఉద్యోగ ఐకాస జిల్లా చైర్మన్ వెంగల్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సమగ్ర శిక్ష అభియాన్ కార్మికులు, ఉద్యోగులు, విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని ఎపి ఉద్యోగ ఐకాస జిల్లా చైర్మన్ వెంగల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్లో ఎపి ఉద్యోగ ఐకాస ఉద్యోగుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఉద్యమ పంథాలో ఉన్న ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ,మున్సిపల్, కార్మికులు విఆర్ఎల ఆందోళనలకు మద్దతుగా వచ్చే ఏడాది నూతన సంవత్సర వేడుకలకు ఉద్యోగులు ఉపాధ్యాయులు దూరంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎపి ఎన్జీవోస్ అసోసియేషన్ సిటీ అధ్యక్షులు ఎంసి కాశన్న, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర సహాధ్యక్షులు ఇ.మద్దిలేటి, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.నాగేశ్వర్, ఆర్ అండ్ బి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌వి.రమణ, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి ,సహాధ్యక్షుడు ఫయాజ్ బాషా, మెడికల్ ఉద్యోగుల ఫెడరేషన్ మధు సుధాకర్ ,ప్రభాకర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ గౌడ్, నాలుగో తరగతి ఉద్యోగుల ఉపాధ్యక్షుడు పుల్లయ్య, డ్రైవర్స్ అసోసియేషన్ కోశాధికారి గోవిందు అండ్ ఉపాధ్యక్షులు మధు సుధాకర్, జాయింట్ సెక్రెటరీ అంజాద్ బాష, ఎపిఎన్‌జిఒస్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కెసిహెచ్.కృష్ణుడు, ఎం.చిరంజీవి, జగదీశ్ రెడ్డి, ట్రెజరర్ నాయుడు , జిల్లా, తాలూకా నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైపర్ డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ , వేదికపై డాక్టర్ వెంకటరంగారెడ్డి, స్టెల్లాసతీష్ తదితరులు

మైపర్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూల్ నగరంలోని ఏ క్యాంప్ మైపర్ ఫార్మసి కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. బీఫార్మసీ, ఫార్మా డీ సంవత్సరం విద్యార్థులకు, రెండో సంవత్సరం విద్యార్థులు ఆహ్వానం పలికారు. ముఖ్య అతిథిగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపపరిన్‌టెండెంట్ డాక్టర్ వి వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ ఫార్మసీలో ఉన్న విద్య, ఉపాధి అవకాశాలను, విద్యార్థి దశలో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ విద్యార్థి దశ ముఖ్యమైనదని ఈ దశలో నేర్చుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ సమయాన్ని వృథా చేసుకోకుండా ఉన్నత పస్థాయికి ఎదగాలన్నారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ , ప్రిన్సిపల్ డాక్టర్ రవి కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, డాక్టర్ రాజ్ కుమార్ , డాక్టర్ సేహన్నా, రఘువీర్ ,వేణు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ స్పోర్ట్స్ కండక్ట్ చేసి బహుమతులు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. .

టిడిపి, జనసేన కష్టపడాలి: టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జనసైనికులందరూ టిడిపి జనసేన ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు కష్టపడి పనిచేయాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. శనివారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో జనసేన పార్టీ కర్నూలు నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిజి.భరత్ ముఖ్య అతిథిగా హాజరై జనసైనికులను ఉద్దేశించి మాట్లాడారు. జనసేన క్యాడర్ మొత్తం పవన్ కళ్యాణ్ మీద అభిమానం వల్ల భావోద్వేగంతో పనిచేస్తారన్నారు. ఏదైనా పని అనుకుంటే దాన్ని పూర్తి చేసేందుకు ఎంతవరకైనా పోరాడేందుకు జన సైనికులు సిద్ధంగా ఉంటారన్నారు. టిడిపి జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ మంచి పాలన అందుతుందని.. ముఖ్యంగా యువత భవిష్యత్తుకు మంచి మార్గం దొరుకుతుందన్నారు. టిడిపి హయాంలో అనంతపురం జిల్లాలో ఏర్పాటైన కియా పరిశ్రమ వల్ల ఆ ప్రాంతం రూపురేఖలు మొత్తం మారిపోయాయని తెలిపారు. అందుకే కర్నూలులో తనను గెలిపిస్తే తనకున్న నెట్ వర్క్‌తో వివిధ కంపెనీలు కర్నూలులో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని, ఉపాధి లేని వారందరికీ పని కల్పించి ఆదాయం వచ్చేలా చేస్తానని భరత్ తెలిపారు. ఈ విషయాలన్నీ యువత గ్రహించి ప్రజలకు వివరించి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. పవన్ కళ్యాణ్ లాగే తాము కూడా ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లో ఉన్నామన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే ఐదేళ్లు తాను కష్టపడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానన్నారు. అనంతరం జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్ మాట్లాడుతూ ప్రజాసేవకు పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారన్నారు. టిడిపి కర్నూలు నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఐటి.విభాగం నేతలు లక్ష్మీకాంత రెడ్డి, అనిత, నాగరాజు, టిడిపి వీరశైవ లింగాయత్ సాధికార సమితి నేత శివరాజ్, టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిజి.భరత్



ఆర్‌పిల ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న అంజిబాబు

ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

మెప్మాలో పనిచేస్తున్న ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు డిమాండ్ చేశారు ఎపి మెప్మా ఆర్పీల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట శనివారం సంఘం జిల్లా అధ్యక్షులు రుద్రమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఎండి అంజిబాబు, ఆర్పీల ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఉమాదేవి, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, మెప్మా ఆర్పీల సంఘం నాయకురాలు శ్యామల, షబానా మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. మెప్మా ఆర్పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆర్పీలకు ఇస్తున్న వేతనాలు ఆర్పిల వ్యక్తిగత అకౌంట్లో జమ చేసే విధంగా తగిన చర్య తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.8 వేలు కూడా మొత్తం రావడంలేదని, ఆన్లైన్ ప్రాబ్లం వల్ల మీటింగులు జరగకపోతే మీటింగ్ జరగలేదని పేరుతో వేతనంలో కోత విధిస్తున్నారన్నారు. అందుకనే కనీస వేతనాలు అమలు చేసే విధంగా తగిన చర్య తీసుకోవాలని కోరారు. ఆర్పీలకు పని భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మహిళలను తరలించే బాధ్యత ఆర్పి లకు కోటాలుగా పెట్టడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఆర్పీ ఉద్యోగస్తుల సంఘం నాయకురాలు సుజాత,స్వాతి, శ్రీదేవి పర్వీన్, కుమారి, మంజుల, ఖాజాబీ, సునీత,లక్ష్మి ,శ్రీదేవి తదితరులు మాట్లాడారు అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఒ ఆఫీసులో అందజేశారు.

జెవివి ఆధ్వర్యంలో లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పెదపాడులోని దామోదర సంజీవయ్య ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జెవివి జిల్లా అధ్యక్షులు బిడి.సుధీర్ రాజు మాట్లాడారు. మూఢనమ్మకాలపై విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలన్నారు. శాస్త్రీయ విద్యపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానో పాధ్యాయులు హరిత, బి.ఇడి విద్యార్థులు ఎస్.లింగరాజు, తిమోతిరాజు, ఎం.బాస్కర్.పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

కనీస వేతనం ఇచ్చి రెగ్యులర్ చేయాలి

- ఐదో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు ఐ ఎఫ్‌టియు డివిజన్ కార్యదర్శి రాజు, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జె నాగరాజు, ఇస్మాయిల్ సాల్మన్ ప్రతాప్ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన దీక్షలు ఐదో రోజు చేరాయి. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వ హించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రేఖ గౌడ్ బృందం, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు బతకన్న తమ మద్దతు తెలిపారు. సమ్మెలో కార్మిక సంఘం నాయకులు బి మునీంద్ర, నల్లన్న, హరీఫ్, జిలాని, పెద్ద కేసన్న, ముక్తార్, లక్ష్మన్న, అల్లాబకాష్, దేవ మాత, మారెమ్మ, సుజాత, తులసమ్మ, అరుణ, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దేవరగట్టుకు కాలినడకన శశికళ కృష్ణమోహన్

ప్రజాశక్తి-ఆలూరు

దేవరగట్టు మాలమల్లేశ్వరస్వామి మొక్కును తీర్చుకొనేందుకు ఆదివారం నాడు కుల బాంధవులతో పాటు ఆలూరు నుండి కాలినడకన వెళుతున్నట్లు శనివారం శశికళ కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తేలిపారు. ఈ నెల 24న ఆలూరులో నిర్వహించిన మదాసి,మదారి కురువ మహా సింహ గర్జన సభ విజయవంతమైన సందర్భంగా నేడు ఆలూరులోని ఉదయం 7గంటలకు శ్రీరాముని దేవాలయం నుండి కాలినడకన అరికేర మీదుగా వెళ్లి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామిని దర్శిం చు కొని మొక్కును తీర్చుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుల బాంధవులు, మిత్రులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



విద్యార్థులతో కరస్పాండెంట్ సురేష్ కోనాపూర్

టెన్త్‌లో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించాలి

- పరిమళ విద్యానికేతన్ కరస్పాండెంట్ సురేష్ కోనాపూర్

ప్రజాశక్తి - మంత్రాలయం

పదవ తరగతి పరీక్షల్లో మంచిగా చదివి అందరూ ఉత్తీర్ణత సాధిం చాలని శ్రీ పరిమళ విద్యానికేతన్ కరస్పాండెంట్ సురేష్ కోనాపూర్ కోరారు. శనివారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నిర్వహణలో ఉన్న శ్రీ పరిమళ విద్యానికేతన్‌లో పదవ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ డే పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పరీక్షల సమయంలో ఒత్తిడికిలోనూ కాకుండా చదివిన ప్రతి విషయాన్ని రాసుకోవడం వల్ల జ్ఞాపకం ఉంటుందని సూచించారు. 9వ తరగతి, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలోకి స్వాగతం పలికగా పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో బాగా చదివి పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పరిమళ పాఠశాలకు, శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులకు తల్లిద ండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఈరన్న, ప్రధానోపా ధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు వనశ్రీ, నాగలక్ష్మి, ఉనరసప్ప, అనుమేష్, గురురాజు, మధు, ఆంజనేయులు, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

బాబు హామీలను నమ్మరు

ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

అధికార దాహంతో అబద్ధాలు చెప్పే చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మరు అని, ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహల్లాద చారి అధ్యక్షతన గడపగడపకు ముగింపు సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఇంటికొక ఉద్యోగం, తాగు తాగునీరు ఇవ్వని చంద్రబాబు ఇప్పుడు మూడు సిలిండర్లు ఫ్రీ, బస్సు ఫ్రీ, రైతుకు రూ.20,000, మహిళలకు నెలకు రూ.1500, వంటి అబద్దపు హామీలతో ప్రజలకు మరోమారు మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అమ్మ ఒడి, విద్య దీవెన, ఆరోగ్యశ్రీ నాడు నేడు, రైతు భరోసా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. 95 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆకర్షించడం గర్వించదగ్గ విషయమన్నారు. మహిళలు, యువకులు ప్రజలు ఓటు వేసే ముందు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభు త్వానికి ఒకసారి పోలికలు చూసి ప్రజల కోసం కష్టపడి పని చేసే నాయకు లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ కార్యకర్తల కోసం నాయకుల కోసం అండగా ఉంటానని, అధైర్య పడరాదని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు తన గెలుపును ఎవరు ఆపలేరన్నారు. రాబోయే ఎన్నికలలో నాలుగవసారి విజయం సాధించి అసెంబ్లీకి వెళ్లడం తధ్యమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి జయమ్మ, నాయకులు దాట్ల కష్ణంరాజు, వీర సేనా రెడ్డి, ఏకం రెడ్డి, సర్పంచ్ పాల్ దినకరన్ ఉప సర్పంచ్ తిక్కయ్య వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కో ఆప్షన్ మెంబర్ మాబు సాబ్, సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, వడ్డే రాముడు, చౌదరి బసవరాజు, సుధాకర్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, అబ్దుల్ సమద్ గ్రామ సర్పంచులు, నాయకులు, అధికారులు, సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. **పెద్దకడబూరు :** మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మండల పరిధిలోని కమ్మలదిన్నె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న నవరత్నాలు సక్రమంగా అందుతున్నాయా లేదా ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర పోటీలలో పాల్గొని కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురాం, సర్పంచ్ నరసప్ప, పెద్దకడబూరు సర్పంచ్ రామాంజనేయులు, ఇస్మాయిల్, వైసీపీ నాయకులు ముక్కరన్న, అర్లప్ప, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



కౌతాళం : మాట్లాడుతున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి



పథకాల బుక్‌లెట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

సచివాలయాలను ముట్టడించిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - ఆదోని

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు, వరలక్ష్మి, సరోజ, జానకి అధ్యక్షతన అంగన్ వాడీలు ఆదోనిలోని 25, 26, 27 వార్డుల సచివాలయాలను శనివారం ముట్టడించి ధర్నా చేశారు. అంతకుముందు శిబిరం నుండి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సిఐటియు పట్టణ, అధ్యక్షులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, ఏఐటియుసి పట్టణ నాయకులు టి వీరేష్, విజయ్ మాట్లాడారు. అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. అంగన్వాడీ వర్క ర్లు పద్మా, రేణుక, సోమక్క. గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వాన, శారద, ఈరమ్మ, అంగన్వాడీలు వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు :** అంగన్వాడీ వర్కర్స్ 19వ రోజు సమ్మె సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ సచివాలయాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి గోవర్ధనమ్మ మాట్లాడారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లప్త వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ప్రాజెక్టు సిడిపిఓ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సెంటర్లకు బలవంతంగా సచివాలయ సిబ్బందిని పొదుపు మహిళా సంఘాల మహిళలను సెంటర్లని నిర్వహణకు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. 19 రోజులుగా సమ్మె జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో బలవంతపు సెంటర్ల నిర్వహణకు ప్రయత్నించడాన్ని సమ్మెను పక్కదో పట్టిం చేటువంటి చర్యగా వారు అభివర్ణించారు. అనంతరం మ్మిగనూరు ప్రాజెక్టు సీడీపీఓ సచివాలయం కార్యదర్శి వారికి వినతి పత్రాలు సమర్పించి, ధర్నాలు నిర్వహించారు. అంగన్వాడీల సమస్యకు మద్దతు ఇవ్వాలని కోరారు. అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాళ్లు నీరజ నాగలక్ష్మి, సునీత, గౌసియా, గ్రేసమ్మ, సుమిత్ర, మేరీ, జయమ్మ, బండాలతా, పుష్పవతి పార్వతి, తులసి, శైలజ, శంషాద్ భాను, రాగమ్మ పాల్గొన్నారు. **ఆస్పరి:** సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిల అధ్యక్షతన స్థానిక సచివాలయం-1, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం ఏవో రాధమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు జ్యోతి,శ్రీదేవి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. **మంత్రాలయం:** అంగన్వాడీలు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా సంత మార్కెట్ సమీపంలో ఉన్న గ్రామ సచివాలయం 1 వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యదర్శి నాగరాజుకు అందజేశారు. సమస్యల పరిష్కారంలో చొరవ చూపేంత వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరిలు, సిఐటియు మండల కార్యదర్శి హెచ్ జయరాజు తెలిపారు. సిఐటియు నాయకులు అంజి, టీ ప్రాణేష్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **హొళగుందలో** సిఐటియు నాయకులు, అంగన్వాడీలు కలిసి హెబ్బటం గ్రామ సచివాలయాల అధికారి ముస్కానకు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడీల జీతాలు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హొళగుంద హెబ్బటం అంగన్వాడీ వర్కర్లు పరిమళ, ఈరమ్మ, మంజమ్మ, మేనకరాణి, ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు. **పెద్దకడబూరు:** ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అంగన్వాడీలు బైఠాయించారు. అంగన్వాడీ విధులను సచివాల సిబ్బందికి అప్పగించరాదని ఇఒఆర్‌డి జనార్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయమ్మ, చిట్టెమ్మ, సుకన్య, రతనమ్మ, అరుణ, శారద తదితరులు పాల్గొన్నారు.



ఆదోనిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు



ఎమ్మిగనూరు : వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీ వర్కర్స్



ఆస్పరి : నిరసన చేస్తున్న అంగన్వాడీలు



మంత్రాలయం : వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీ వర్కర్స్

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే సీటు సగరులకు కేటాయించాలి

- సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బి.సత్యన్న

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



ఎమ్మిగనూరు అసెంబ్లీ సీట్లు రాజకీయ పార్టీలు సగరులకు కేటాయి ంచాలని సగర సంఘం జిల్లా అధ్యక్షులు బి సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సగరులు దేశవ్యాప్తంగా దాదాపు 20కోట్ల మంది ఉన్నారని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని నియోజ కవర్గాలలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారన్నారు. ఎమ్మిగనూరులో చేనేత వర్గాలతో సమానంగా సగరులు ఉన్నారని, ఆలూరు నియోజకవర్గంలో ఉన్న బిసి వర్గాలలో ఉప్పర(సగర) కులం పోటీపడేవిధంగా ఉందన్నారు. మరీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక నిర్ణయాత్మక శక్తిగా ఉన్న సగరులను ఏ రాజకీయ పార్టీ గుర్తించకపోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఎమ్మిగనూరులో చేనేతలు ఎక్కువగా ఉన్నారని వైసీపీ చేనేతలకు సీట్ ఇస్తానని చెబుతోందని, ఎమ్మిగనూరులో చేనేతలతో సమానంగా సగరులు ఉన్నారన్నారు. సగరులకు కూడా రాజకీయ పార్టీలు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. చట్ట సభలలో ఉప్పర సగర కులానికి ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయ పార్టీలకు సగర ఉప్పర సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

యుటిఎఫ్ నూతన డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి : ఎమ్మిగనూరు

ప్రభుత్వ విద్యా పరిరక్షణకు,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అందరూ బాధ్యతగా కృషి చేయాలని ప్రముఖ వైద్యులు డా.మాల కొండయ్య కొనియాడారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 2024 సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీ యుటిఎఫ్) నూతన డైరీ, అధ్యాపక దర్శినిని సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డా. మాలకొండయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పంపాపతయ్య, గోనెగండ్ల మండల విద్యాశాఖ అధికారి జి.రామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్. దావీదు, జె.యల్లప్ప, నరసింహులు,దేవపాల్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మల్లారి నాగరాజు, అల్లబ కాష్, ప్రకాష్, రాజు,లతీఫ్, చంద్రపాల్,విజయ్,లక్ష్మణ్, శివ కుమార్, పాపయ్య, ప్రసాద్, గురుస్వామి, నాగరాజు,రంగన్న మొదలగువారు పాల్గొన్నారు.యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు అలుపెరుగనిపోరాటం చేస్తోందన్నారు.



డైరీ క్యాలెండర్ లో ఆవిష్కరిస్తున్న నేతలు

విద్యా, ఉపాధి కోసం ఉద్యమిద్దాం

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

అందరికీ విద్యా, ఉపాధికై ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్, శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం కేటాయించాలని, ప్రభుత్వ మైనార్టీ ఐటిఐ కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, గణేష్, శశిధర్, సూరి, రాజు, సమోస్, యశ్వంత్, పవన్ చందు, సన్నీ, వీరేంద్ర, సుభాన్, పవన్, రాజు, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆలూరు:** విద్యార్థి గుండె చప్పుడు ఐన ఎస్ఎఫ్ఐ అద్వార్యంలో ఆలూరులో అలుపెరగని పోరాటాలు చేసిందని యుటిఎఫ్ నాయకులు జంబు లింగయ్య, రిటైర్డ్ హెచ్ఎం గోవిందప్ప, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైన అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా ఆలూరులో స్థానిక గర్ల్స్ హైస్కూల్ నందు ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం అనే నినాదంతో 1970లో కేరళలోని తివేంద్రం (తిరువనంతపురం) డిసెంబర్ 30,31 తేదీలో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ 54 వసంతాలు జరుపుకుంటుందన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్నో సమరశీల పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. విద్య, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించి, శాస్త్రీయ విద్య కోసం, కళాశాలలో సీట్ల కోసం, స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ వసతి, కనీస సౌకర్యాలు, పేద వాడికి చదవును అందుబాటులో అందించడం కోసం, యూనివర్సిటీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, విద్యార్థినీలపై దాడులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేసిందన్నారు. భగత్ సింగ్, అంబేద్కర్, చేగువేరా ఆశయాల బాటలో నడుస్తూ విద్యార్థుల్లో క్రమ శిక్షణ, నైతిక విలువలను పెంపొందించేందుకు అను నిత్యం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన్ మండల ఉపాధ్యక్షుడు గిరి, మండల నాయకులు ఉమేష్,బసవ,మహేష్ గర్ల్స్ కన్వీనర్ త్రిష,కో కన్వీనర్ల జమీల,భవాని నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **హొళగుంద:** ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు మండల ఉపాధ్యక్షులు గంగాధర్ అధ్యక్షతన మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, మండల కార్యదర్శి మల్లికార్జున జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లా డుతూ నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నాయన్నారు. విద్యార్థులు పోరాటాలకు సిద్ధం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాది, పంప,పవన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ఆదోని: జెండా ఆవిష్కరించిన నాయకులు



హొళగుంద: జెండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



ఆలూరు :జెండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యతోపాటు కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎంఈఓ-2 శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలం పరిధిలో మండిగిరి గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల (టి.సి) పాఠశాలను ఇన్నర్ వెల్ క్లబ్ ఆఫ్ ఆదోని సభ్యులు శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు డ్రాయింగ్ నైపుణ్యాన్ని వెతికి తీసేందుకు విద్యార్థులకు అవసరమైన బుక్కులు కలర్ పెన్సిల్ అందించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికర్జున తెలిపారు. ఎంఈఓ 2 శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందించే బోధనాలతోపాటు కళల పట్ల ఆసక్తి కనబరచాలని విద్యార్థులను కోరారు. ఇన్నర్ వెల్ క్లబ్ సభ్యులు అందించే డ్రాయింగ్ పరికరాలను ఉపయోగించి, డ్రాయింగ్ బాగా నేర్చుకుని మండల,రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనాలని కోరారు. ఇన్నర్ వెల్ క్లబ్ అధ్యక్షురాలు విట్టా శ్రావణి,సభ్యురాలు విట్టా శ్రీలత మాట్లాడుతూ పేద విద్యార్థులకు మా సంస్థ ద్వారా అందించే పరికరాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. డ్రాయింగ్ పరికరాలు అందించడం మాకు సంతోషంగా ఉందని,రాబోయే రోజుల్లో విద్యార్థులకు మా సంస్థ తరపున సహకారం ఉంటుందన్నారు. ఇన్నర్ వెల్ క్లబ్ సభ్యులకు ఎంఈఓ 2 శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వెల్ క్లబ్ ఆఫ్ ఆదోని సభ్యులు రాయచోటి అభిరూప,టీ.జీ.మాలతి,కోరుల,కీర్తి,లీనా,సౌమ్య, పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు డ్రాయింగ్స్ బుక్కులు పంపిణీ చేస్తున్న సభ్యులు

న్యూ ఇయర్ వేడుకల్లో ఆంక్షలు ఉల్లంఘిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - మంత్రాలయం

న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు శాఖ వారి ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంత్రాలయం, మాధవరం ఎస్ఐలు వేణుగోపాల్, రాజు, కిరణ్ బాబుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళల్లో పోలీసుల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యూఇయర్ వేడుకలను పురస్కరించుకుని ఎవరూ కేకు కటింగ్‌లతో పార్టీల నిర్వహణకు, డిజెలకు, డ్యాన్స్‌లకు అనుమతి లేదని పేర్కొన్నారు. మద్యం, మాంసం పేకాట వ్యభిచారం వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు చెప్పారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : ఎస్ఐ

చిప్పగిరి: మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో ఎస్సై రమేష్ బాబు పర్యటించి నూతన సంవత్సర వేడుకల పట్ల పలు జాగ్రత్తలు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగు కుండా ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మద్యం సేవించి రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా తిరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

2న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఆదోని : ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, మహిళా విభాగ్, లయన్స్ క్లబ్ సంయుక్త జనవరి 2న ముగ్గుల పోటీలు నిర్వహి స్తున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ గోపీనాథ్, ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారి శ్రీనాథ్ గుప్తా, డైమండ్ రఘు తెలిపారు. శనివారం ఆదోనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదోనిలోని ఎస్‌కెడి కాలనీ, ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారం భమవుతాయని, పోటీదారులు ముగ్గులకు సంబంధించిన కలర్లు సరంజామా వారే తెచ్చుకోవాలన్నారు. 9849478178 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకో వాలన్నారు. సౌజన్య కర్తగా టీజీ ఆనంద్, వంకదారి శ్రీనాథ్ గుప్తా ఉంటారన్నారు. ఈ సమావేశానికి కార్య దర్శి మిర్యాల శ్రీధర్, సభ్యులు ప్రతాప్, ఈరన్న శెట్టి, డైమండ్ రఘు, మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు సంగీత, మమతశ్రీ పాల్గొన్నారు.

NAME CHANGE

I, NAGARKATTA SAJIDA BEE (Old Name) R/o.H.No:49/50A/87/C21A, Lakshmi Nagar, Kurnool , Kurnool dist, AP., have changed my name as NAGARKATTA SAJIDA BEGUM (New Name) W/o. NAGARKATTA ABDUL RAHEEM

ADONI MUNICIPALITY

e-Procurement Tender Notice

Roc.No.30/2023-24-E1 Dated : 28-12-2023

Invites Tender Notice Under **General Funds**

Down loading Start date and Time : 29-12-2023 @ 5.00 PM
Down loading End date and Time : 17-01-2024 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in. or Cell No.9849906650

Raghunatha Reddy G
Commissioner, Adoni Municipality.



సమ్మె బాట...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా పలు రంగాలకు చెందిన ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెలను కొనసాగిస్తున్నారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, గ్రాడ్యుటి ఇవ్వాలని, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టిక ఆహారంఇవ్వడం కొరకు అదనపు నిధులుకేటాయించాలని అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. 19 రోజులుగా అనేక రూపాలలో నిరసనలు తెలియజేస్తున్నారు. వంటావార్పు, ఒంటికాలిపై నిలబడి, మెడకు ఉరితాళ్లు బిగించుకున్నట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మానవహారాలు, పొర్లుదండాలు, మోకాళ్లపై నిలబడి వివిధ రూపాల్లో నిరసన తెలియజేశారు. ఎంపి, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. విగ్రహాలకు, దున్నపోతులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంగన్‌వాడీలకు టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన పార్టీలు, కార్మిక, రైతు, ప్రజా సంఘాలు, ఎపిడబ్ల్యూజెఎఫ్ మద్దతు తెలిపాయి. న్యాయమైన కోరికలను సాధించుకునేంత వరకూ పోరాటం సాగించాలని, మీ వెంట మేముంటామని భరోసానిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. నిరవధిక సమ్మెలో ఉద్యోగులు ఎంటిఎస్ ఇచ్చిన మూడు జిఒలను అమలు చేయాలని, 62 సంవత్సరాలు సర్వీసు కొనసాగించాలని, మెటర్నిటీ లీవులతో కూడిన వేతనాలు, రూ.26 వేల కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు మున్సిపల్ కార్మికుల సమ్మెతో పురపాలికల్లో వీధులు చెత్తమయంగా మారుతున్నాయి. ఎపి భూ యాజమాన్యం హక్కు చట్టం జిఒ నెంబర్ 512ను వెంటనే రద్దు చేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో జరుగుతున్న రిలే దీక్షలు 20 రోజులుగా కొనసాగిస్తున్నారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇప్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని క్లాప్ డ్రైవర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలు చేస్తున్నారు. వివిధ రూపాల్లో నిరసన తెలిపారు.

పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు : అధికార పార్టీ నేతల అండదండలతో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలు గాలికి వదిలేసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన కుడా (కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ) అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నామమాత్రపు తనిఖీలతో మమ అనిపించేస్తున్నారు. కుడాను 2017లో ఏర్పాటు చేశారు. దీని పరిధి, 15,306 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. కుడా పరిధిలో వెంచర్లు వేయాలంటే తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. దీనిని ఎవరూ పాటించడం లేదు. కర్నూలు శివారు ప్రాంతంలో గతంలో అధికారులు తనిఖీ చేసి వంద వరకు అక్రమ వెంచర్లు ఉన్నట్లు గుర్తించారు. నంద్యాల పరిధిలో 88, ఎమ్మిగనూరు 70, ఆదోని 10, బేతంచర్ల 21, నందికొట్కూరు 12, ఆళ్లగడ్డ 25, గూడూరు పట్టణ పరిధిలో ఎనిమిది వరకు అనుమతి లేని వెంచర్లు ఉన్నట్లు తేల్చారు. వీటి విస్తీర్ణం పది వేల ఎకరాలకు పైగా ఉన్నట్లు అంచనా.

అవీ..ఇవీ..అన్నీ...

జిల్లా వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు, పలు కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. జగనన్న విద్యాకానుక మొత్తాన్ని ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది.



2023 సాగిందిలా...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మరికొన్ని గంటల్లో 2023 సంవత్సరం ముగియనుంది. 2024 సంవత్సరం ప్రారంభం కానుంది. ఈ ఏడాదిలో ఎన్నో కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా జరిగాయి. ఏడాది ముగియనున్న సందర్భంగా కొన్ని ముఖ్యమైన ఘటనలను గుర్తు చేసుకుందాం...

డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ : కర్నూలు వేదికగా డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ నిర్వహించారు. కర్నూలు నగరంలోని మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో ఈ మహాసభను నిర్వహించారు. ప్రారంభం సందర్భంగా తొలి రోజు సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామటాకీస్, మౌర్యా ఇన్ కూడలి, రాజ్ విహార్ కూడలి మీదుగా ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రతినిధుల సభ నిర్వహించారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. చివరి రోజు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పాదయాత్ర : కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 7 వరకూ పాదయాత్ర చేపట్టారు. ఆదోని నుంచి కర్నూలు వరకూ ఈ పాదయాత్ర సాగింది. ఐదు రోజుల పాటు సాగిన ఈ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పట్టారు. చివరి రోజు కర్నూలులో పాదయాత్ర సాగింది. బళ్లారి చౌరస్తా నుంచి కర్నూలు కలెక్టరేట్ వరకూ భారీ పాదయాత్ర నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద మహా ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నాలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పాల్గొని మాట్లాడారు.

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ : కెవిపిఎస్ రాష్ట్ర మహాసభకు కర్నూలు వేదికైంది. కర్నూలు నగరంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ నిర్వహించారు. ప్రారంభం సందర్భంగా తొలి రోజు సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామటాకీస్, మౌర్యా ఇన్ కూడలి, రాజ్ విహార్ కూడలి మీదుగా ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రతినిధుల సభ నిర్వహించారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. చివరి రోజు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.

ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సాగింది. ఆదోని నుంచి ప్రారంభమైన బస్సుయాత్ర తొలి రోజు కర్నూలు జిల్లాలో సాగింది. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే హాజరై ఈ బస్సుయాత్రను ప్రారంభించారు. తొలి రోజు ఆదోని, ఆలూరు, పత్తికొండ, కోడుమూరు మీదుగా కర్నూలు వరకూ సాగింది. రెండో రోజు కర్నూలు నుంచి ప్రారంభమైన పాదయాత్ర నందికొట్కూరు, ఆత్మకూరు, నంద్యాల మీదుగా కడప జిల్లాలోకి ప్రవేశించింది.

అట్టహాసంగా కర్నూలు బాలోత్సవం : కర్నూలు నగరంలో ఫిబ్రవరిలో కర్నూలు బాలోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. కర్నూలు నగర శివార్లలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాల వేదికైంది. రెండు రోజుల పాటు ఈ బాలల పండుగ సాగింది. విద్యార్థులకు నృత్యం, పాటల పోటీలు, వక్తృత్వ, వ్యాస రచన పోటీలను, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషదారణ వంటి అంశాల్లో పోటీలను నిర్వహించారు. విజేతలకు మొమెంటోలను ప్రదానం చేశారు.

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు : కర్నూలు నగరంలో డిసెంబర్ 15, 16, 17 తేదీల్లో అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. జాతీయ కౌన్సిల్ సమావేశాల ప్రారంభం సందర్భంగా తొలి రోజు సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామటాకీస్, మౌర్యా ఇన్ కూడలి, రాజ్ విహార్ కూడలి మీదుగా ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. తొలి రోజు పతాకావిష్కరణ, అధ్యక్షోపన్యాసాన్ని ఎఐకెఎస్ అఖిల భారత అధ్యక్షులు అశోక్ ధావలే చేశారు. కార్యదర్శి నివేదికను ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ప్రవేశపెట్టగా దానిపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు.



నిరంతరం పటిష్ట నిఘా : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



ఈవిఎంల గోడౌన్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, వివిధ పార్టీల నాయకులు

జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్ర పరిచిన గోదాము వద్ద 24/7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ సంబంధిత సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నంద్యాల పట్టణం టెక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోదామును శనివారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్‌లను, అక్కడి భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఫైర్ సేఫ్టీ, లాక్ సిస్టమ్, కిటికీల సమీపంలో గ్యాప్ లేకుండా చూడటం తదితర అంశాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి 2030 కంట్రోల్ యూనిట్లు, 2509 బ్యాలెట్ యూనిట్లు, 2452 వివి ప్యాట్లు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1924 కంట్రోల్ యూనిట్లు, 2520 బ్యాలెట్ యూనిట్లు, 2451 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాకు మొత్తంగా 4893 బియులు, 4220 సియూలు, 4847 వివి ప్యాట్‌లు వచ్చాయన్నారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, టిడిపి తరుపున శివరామిరెడ్డి, కాంగ్రెస్ తరుపున రియాజ్ బాషా, సిపిఎం తరుపున నరసింహ, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

వినూత్నంగా అంగన్‌వాడీల నిరసన

- నంద్యాలలో గంగిరెద్దుకు వినతి - రుద్రవరంలో పచ్చిగడ్డి, ఆకులు తింటూ...
- మిడుతూరులో బస్సుల అద్దాలు తుడుస్తూ .. - సచివాలయాల వద్దకు ర్యాలీలు..
- 19వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె
- ఆళ్లగడ్డలో మాజీ మంత్రి అఖిలప్రియ మద్దతు

ప్రజాశక్తి -విలేకరులు

తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీలు చేపట్టిన సమ్మె 19వ రోజు కొనసాగింది. నంద్యాలలో గంగిరెద్దుకు వినతి ఇచ్చి నిరసన తెలిపారు. మిడుతూరులో ఆర్‌టిసి బస్సు అద్దాలు తుడిచి నిరసన తెలిపారు. రుద్రవరంలో పచ్చిగడ్డి, ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. చాగలమర్రిలో ఉరితాళ్లతో నిరసన తెలిపారు. డోన్, రుద్రవరం, వెలుగోడు ఇతర ప్రాంతాల్లో అంగన్‌వాడీలు సచివాలయాల వద్దకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాలు సమర్పించారు. ఆళ్లగడ్డలో అంగన్‌వాడీల నిరసనకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మద్దతు తెలిపి పాల్గొన్నారు.

నంద్యాల రూరల్ : నంద్యాల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సమ్మెలో భాగంగా శనివారం బసవన్న(గంగిరెద్దు)కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందిస్తూ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యం.నిర్మల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టగానే తెలంగాణ కంటే అధికంగా జీతం చెల్లిస్తామని చెప్పి అధికారంలోనికి వచ్చిన తర్వాత చేతులెత్తేసిందని విమర్శించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె విరమించేది లేదన్నారు. ప్రాజెక్టు కార్యదర్శి టి.సునీత, ప్రాజెక్టు నాయకురాళ్లు నాగరాణి, ప్రసన్న, నీలిమ, లలితమ్మ, సరస్వతి, రాజేశ్వరితో పాటు అంగన్వాడీ, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలో శనివారం అంగన్వాడీలు దీక్షా శిబిరం నుండి ర్యాలీగా వెళ్లి 14వ సచివాలయం ఎదుట ధర్నా చేసి మౌలిక సదుపాయాల కల్పన కార్యదర్శి నాగరాజుకు వినతి పత్రం అందజేశారు.అనంతరం టి.శివరాం, పి.రామాంజనేయులు, నక్కి శ్రీకాంత్ మండల కోశాధికారి నాగమద్దయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన, రహమద్బి, సుమలత మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మీస్వరి, విజయలక్ష్మి, సుభద్ర, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, శ్యామల, ప్రమీల, ఆయాలు ధనలక్ష్మి, మాధవి, అరుణ, లక్ష్మీదేవి, మాసుంబి, నాగలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం మౌలిక సదుపాయాల కల్పన కార్యదర్శి నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఎంఆర్‌పిఎస్ ,మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య, ఎంఆర్‌పిఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రెడ్డి పోగుల భాస్కర్, మహాజన సోషలిస్టు పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దు పెంట కేశవయ్య, నాయకులు నాగేంద్ర,వెల్దుర్తి మండల అధ్యక్షులు గిడ్డయ్య, డోన్ పట్టణ అధ్యక్షులు సురేంద్ర సంఘీభావం తెలిపారు. **బేతంచెర్ల :** అంగన్వాడీలు సిఐటియు **మిగతా 6వ పేజీలో...**



గంగిరెద్దుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న నాయకులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు

ఘనంగా రావుస్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో రావుస్ కళాశాల 31వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా పోచబ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, జి.రవికృష్ణ, ఆర్ఐఓ డిఐఈఓ బి సునీతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. అప్పారావు నాకు గత 25 సంవత్సరాల నుంచి తెలుసని, నంద్యాలలో నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుకు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రావుస్ కళాశాలను 31 సంవత్సరాలుగా ఎలాంటి మచ్చ లేకుండా నిర్వహించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణను కూడా విద్యార్థులకు నేర్పిస్తున్న సంస్థ అన్నారు. జి.రవికృష్ణ మాట్లాడుతూ ఎలాంటి లాభా పరీక్ష లేకుండా జేఈఈ మెయిన్స్, నీట్‌లో శిక్షణ ఇస్తూ ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఆర్ఐఓ డిఐఈఓ మాట్లాడుతూ నిబంధనల నడుస్తున్న కళాశాల అన్నారు. కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు మాట్లాడారు. రావుస్ కోచింగ్ అకాడమీ 1986లో ప్రారంభించి, బ్యాంక్ కోచింగ్, ఏపీఆర్జేసీ కోచింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత రాయలసీమ ప్రాంత విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం కష్టంగా ఉందని గమనించి 1992లో రావుస్ కళాశాలను ప్రారంభించామన్నారు. రావుస్ కళాశాల విద్యార్థులు ప్రపంచంలోని అన్ని దేశాలలో ఉన్నారని, ఇందుకుదుకు తాను గర్వపడుతున్నానని చెప్పారు. కళాశాల డైరెక్టర్ ఏమోని చంద్ర మాట్లాడుతూ ఆను అప్పారావు గారి పెద్దబ్బాయినని, తాను కూడా ఇదే కళాశాలలో చదువుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, కో ఆప్షన్ నెంబర్ పడగండ్ల సుబ్రహ్మణ్యం, ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రోడ్డ సుంకయ్య, సంగమేష్ జగదీష్, నారాయణస్వామి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రావూస్ కళాశాల వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా తదితరులు

ఆచరణలో సామాజిక సాధికారత

- వైసిపి ప్రభుత్వానికే సాధ్యం - నంద్యాల బహిరంగసభలో ఉపముఖ్యమంత్రులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలోనూ, దేశంలోనూ సామాజిక సాధికారత 76 సంవత్సరాలుగా నినాదం గానే మిగిలిపోయిందని, వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సామాజిక సాధికారతను ఆచరణలో పెట్టారన్నారు. అనేక మందికి కుల, మతాలకు అతీతంగా పదువులు ఇచ్చి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.అంజాద్ బాషా అన్నారు. శనివారం సామాజిక సాధికార యాత్ర నంద్యాలకు వచ్చిన సందర్భంగా గాంధీ చౌక్ లో జరిగిన బహిరంగ సభను నంద్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అంజాద్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గంలో 25 మంది మంత్రులలో 15 మందికి ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీలకు మంత్రి పదవులు ఇచ్చారన్నారు. బిసిలే బ్యాక్‌బోన్ అనిచెప్పుకునే చంద్రబాబు బిసిలను వాడుకుంటున్నా రన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి మైనార్టీలను చంద్రబాబు మోసం చేస్తున్నారని చెప్పారు. మైనార్టీలను ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీని, మార్కెట్ చైర్మన్‌ను, మున్సిపల్ చైర్మన్‌ను చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. నంద్యాల జిల్లా ప్రజల చిరకాలం వాంచ మెడికల్ కాలేజీని తెచ్చారన్నారు. శిల్పా వ్యక్తి కాదు.. శిల్పా బ్రాండ్ అని ఆయనను వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ పనిచేసి ఉంటేనేనాకు ఓటు వేయండి అని చెప్పే నాయకుడు జగన్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ అస్సలు ఆట మొదలైందని ప్రజల అండదండలు.. ఆధారాభిమానాలు ఉన్నంత వరకు శిల్పా జెండా ఎగర వేస్తామన్నారు. కొందరు ఆకురౌడీలు అంటున్నారని, శిల్పా కుటుంబాన్ని ఊరు వదలిస్తామని చెప్పుతున్నారని అంత దమ్ము ధైర్యం ఉందా ...చూసుకుందాం రండి అంటూ శిల్పా మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. నంద్యాల పట్టణం అభివృద్ధి కోసం మరో సారి నా బిడ్డను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పాలన చేయాలని నా బిడ్డకు కోడలికి చెప్పానని, డబ్బులు ప్రజల నుండి తీసుకోవలసి వస్తే రాజకీయాలనుండి తప్పుకోవాలని సూచించినట్లు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నలుగురు పేర్లు రాసుకోవడానికి రెడ్‌బుక్ అవసరమా పప్పు అని నారా లోకేష్ నుద్దేశించి వ్యాఖ్యానించారు.వచ్చేది వైసిపి ప్రభుత్వమే నని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి ఆయన గురించి మాట్లాడినవారిని వదలమని అన్నారు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో శిల్పారవికోసం ఇంత మంది అభిమానులు రావడం చూస్తే మీగుండెల్లో శిల్పారవి ఉన్నాడనేది అర్థం అవుతుందన్నారు. జగనన్న సైనికులు వస్తేనే ఇంతమంది వచ్చారంటే... ఇక జగనన్న వస్తే టిడిపి, జనసేన భూస్తాపితమే అన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే ఇంత జనాన్ని మీరు తెచ్చుకోగలరా అని తెలుగుదేశం నాయకులకు ఛాలెంజ్ విసిరారు. ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ కళలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం పరితపించే జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదన్నారు. నంద్యాల నియోజకవర్గం రూ.980 వేల కోట్లు ఖర్చు పెట్టారని, వివేకంతో ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. వైసిసి జిల్లా అధ్యక్షులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనార్టీ సలహాదారుడు అభిబుల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్. మాబున్నిసా, మార్క్ ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి సతీమణి,కౌన్సిలర్ నాగినిరవి సింగారెడ్డి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అంజాద్ బాషా, వేదికపై ఉప ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- మానవహారం చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు
- మాజీ మంత్రి అఖిలప్రియ, పలువురు నాయకులు మద్దతు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఈ ఆందోళనకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సంఘీభావంగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఉద్యమాలు జరుగుతున్నాయని, దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి ఏమిటో తెలిసిపోతుందని అన్నారు. ఇటువంటి ప్రభుత్వాలు ఎక్కడా ఉండవని, టిడిపి ప్రభుత్వం వస్తే ఉద్యోగులకు ఎల్లవేళలా ఉండగా ఉంటానని తెలిపారు. అలాగే టిడిపి జిల్లా కార్యదర్శి తులసి రెడ్డి తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

డిమాండ్లు సాధించే వరకు పోరాడాలి : ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా పాల్గొన్న ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని కోరారు. వారితో పాటు జిల్లా అధ్యక్షులు మాధవస్వామి, రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సాంబశివుడు, రాష్ట్ర కౌన్సిలర్ పుల్లారెడ్డి, జిల్లా కార్యదర్శులు మల్లెల పుల్లయ్య, పవన్ కుమార్, నగిరి వెంకటేశ్వర్లు సమ్మెకు సంఘీభావం తెలిపారు.



ఎస్ఎస్ఎ ఉద్యోగులకు మద్దతు తెలియజేస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

యువకుడి దారుణ హత్య

- వరుసకు బావమరిదే బావను హత్య చేసిన వైనం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని కూలూరు రస్తా సమీపంలో అస్లాం(22)ను వరుసకు బావమరిదైన సుబహాన్ కత్తితో దారుణంగా పొడిచి హత్య చేసిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై రమణయ్య తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన అస్లాం, సుబహాన్లు బావాబామర్ధులు ఇద్దరూ కలసి మద్యం సేవించేవారు. ఆ సమయంలో ప్రతిసారీ సుబహాన్ తల్లి ప్రవర్తనపై అస్లాం అసభ్యంగా తిడుతూ ఉండడంతో కోపం పెంచుకున్నాడు. స్థానిక కూలూరు రస్తాలో ఓ స్నేహితుడి మేడపైన శుక్రవారం రాత్రి మద్యం సేవించేప్పుడు కూడా సుబహాన్ తల్లి గురించి అస్లాం అసభ్యంగా తిడుతుండడంతో కోపంతో జేబులో పెట్టుకొచ్చిన కూరగాయలు తరిగే కత్తితో అస్లాంను దారుణంగా పొడిచి చంపాడు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్, ఎస్సై రమణయ్య ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తల్లి నసిమూన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని ఎస్సై వివరించారు.


సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని దొరకోట, కరీంబాగ్, ఆస్థానం ఏరియాలలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ మహేష్, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, ఎంఈఓ స్వరూప, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్, వైసిపి ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, ఆర్యవైశ్య సంఘం నాయకులను నూకల వెంకటసుబ్బయ్య, నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, సైకిల్ షాప్ మహబూబ్ వలీ, వార్డు మెంబర్ సూరి ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ రవి కుమార్, నూకల విజయ్ కుమార్, శ్రీరామ సుబ్రహ్మణ్యం, గుండా రవికుమార్, జక్కా నాగరాజు, కేతేపల్లి చంద్రయ్య వంకదారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి పబ్లిక్ స్కూల్లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - బనగానపల్లె

కోవెలకుంట్లలోని జ్యోతి సీబీఎస్సీ స్కూల్ నందు శనివారం స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ దాదాపు 72 మంది ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ సవిత్నాథ్ రెడ్డి, వారి సోదరులు అశోక్ రెడ్డి, మణికంఠ రెడ్డితో పాటుగా దాదాపు 72 మంది రక్తదానం చేయడం చాలా స్ఫూర్తిదాయక విషయమన్నారు. స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ చదువుతోపాటు మా పాఠశాలలో సామాజిక చైతన్యం నింపే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు ఉచితంగా రక్తదానం చేయాలని కోరిన వెంటనే మా పిలుపునందుకుని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.


రక్తదానం చేస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

- రాస్తారోకో, అర్ధనగ్న ప్రదర్శన, నల్ల బ్యాడ్జీలతో నిరసన
- ఆళ్లగడ్డలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మద్దతు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పర్మినెంట్ చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ , కే. మహమ్మద్ గౌస్, కర్నూలు జిల్లా కార్యదర్శి గోపాల్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని, జీవో నెంబర్ 7 ప్రకారం స్కిల్డ్ , సెమి స్కిల్డ్ వేతనాలు అర్హులైన కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి నాయకులు రామకృష్ణ, ఆదాము, రామాంజనేయులు, నాగేశ్వరరావు, సిద్దయ్య మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర 5వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు పాత మున్సిపల్ కార్యాలయం నుంచి రాజావీధి, నంద్యాల టర్నినింగ్, గౌడ్ సెంటర్,బస్టాండ్, పాత బస్టాండ్, తహశీల్దార్ కార్యాలయం మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు అర్ధనగ్న ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గొడుగురాజు, జోసెఫ్, పెద్ద నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు తిమయ్య, నాగన్న, మోహన్, సురేష్, దానమయ్య, రవి, రూతమ్మ, జీవరత్నమ్మ, మణెమ్మ, సుగుణమ్మ, కుమారి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎన్జీవోస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాజశేఖర్, ఫక్రుద్దీన్‌లు మద్దతు తెలియజేశారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పరమేష్ అధ్యక్షత వహించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్, సల్వాది నాగన్న, రాజోలు ప్రభాకర్, ప్రతాప్, స్వాములు, డ్రైవర్ హరికృష్ణ, సుందర్రాజు, చంద్రకళ, నాగమ్మ, మల్లమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ కార్మికులకు మద్దతుగా అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు. **డోన్** : డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు 5వ రోజుసమ్మె చేశారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని దీక్షా శిబిరంలో నల్ల దుస్తులు, నల్ల కండువాలు వేసుకొని మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు.సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మండల, పట్టణ అధ్యక్షులు పి.రామాంజనేయులు,నక్కి శ్రీకాంత్,కోశాధికారి నాగమద్దయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, అధ్యక్ష, ఉపాధ్యక్షులు గోవిందు,పెద్ద ఎల్లయ్య మాట్లాడారు. **ఆళ్లగడ్డ :** మున్సిపాలిటీ కార్మికుల సమ్మెకు మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, తాలూకా యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్ తదితరులు సంఘీభావం తెలిపారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలను ఆమె సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు వేతనాల పెంపు, మిగిలిన సమస్యల పరిష్కారం కోసం దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మూడు, నాలుగు నెలల అనంతరం తమ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వేతనాల పెంపుతోపాటు అన్ని హామీలను నెరవేరుస్తామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబుని కలిసి కార్మికుల మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. వారి డిమాండ్లను నెరవేర్చే విధంగా చూడాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రాజ్యలక్ష్మి, పెద్దక్క, ముంతాజ్ మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, ప్రసాద్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


నంద్యాలలో రాస్తారోకో చేస్తున్న మున్సిపల్ కార్మికులు



ఆత్మకూరులో అర్ధనగ్న ప్రదర్శన చేపడుతున్న నాయకులు


నందికొట్కూరు : మాట్లాడుతున్న నాయకులు

శిల్పాకు దమ్ముంటే టిడిపిలోకి వలసలను ఆపుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది మండలాల్లో వైసిపి నుండి టిడిపిలోకి చేరే వలసలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దమ్ముంటే ఆపుకోవాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సవాల్ చేశారు. శనివారం మండలంలోని పార్నపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన ఆయన పార్టీ నాయకుడు బుల్లెట్ రాఘవరెడ్డి ఇంట్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండవ పంటకు తెలుగు గంగ, కేసీ కెనాల్ కింద నీరు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. నాడు టిడిపి ప్రభుత్వం హయాంలో వేసిన రోడ్లు, ఆయకట్టు రోడ్లు మాత్రమే ఉన్నాయని, ఇప్పటివరకు కొత్త రోడ్లు ఎక్కడా వేయలేదన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు బహిరంగంగా ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని, ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని, డబ్బుతో ప్రలోభాలు పెట్టి ప్రజలను కొనలేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని, తప్పు చేసిన ఎంతటి వారినైనా వదిలేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగు యువత శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెలగల రామచంద్రుడు, నాయకులు బుల్లెట్ రాఘవరెడ్డి, మురళీమోహన్ రెడ్డి, నర్ల రాఘవరెడ్డి, వెంగళ్రెడ్డిపేట శ్రీనివాసులు, పాల శంకర్, సిద్దయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

16న రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలం పెద్దదేవలాపురం గ్రామంలో జనవరి 16న పెద్దబాదుల్లా స్వామి, చిన్న బాదుల్లాస్వామి, లింగమయ్య స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమాల సందర్భంగా పెద్ద బాలన్న నాయక్ కుమారుడు పి కృష్ణ నాయక్ సౌజన్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి బండలాగుడు బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు కృష్ణనాయక్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా బండలాగుడు పోటీల్లో పెద్ద బండ విజేతలకు బహుమతులు వరుసగా రూ. 50 వేలు, 30 వేలు, 20 వేలు, చిన్న బండ పోటీల విజేలకు రూ. 40 వేలు, రూ. 25 వేలు, రూ. 20 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ రుసుం వెయ్యి రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 99483 83592, 99086 98770, 98665 84243 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం-ఆంధ్ర

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామీణ ప్రాంత యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర నిర్వహిస్తుందని ఉపసర్పంచ్ నరసింహులు, కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. శనివారం బానకచెర్ల గ్రామంలో ఆడుదాం-ఆంధ్ర పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఓబుల్ రెడ్డి, స్పెషలాఫీసర్ అంజలి దేవి, పాఠశాల హెచ్ఎం మధుసూదన్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, సాయి కృష్ణ, నాగరాజు, కళ్యాణి పాల్గొన్నారు.

ఎస్‌డిఆర్ అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలోని ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాలలో ఐఐటి మాథ్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న వివి లక్ష్మిప్రసాద్‌కు డాక్టరేట్ లభించింది. శనివారం హొసూరులో జరిగిన కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ ప్రతినిధులు ఆయనకు ఈ అవార్డును అందజేశారు. అప్లికేషన్స్ ఆఫ్ మేథమేటిక్స్ ఇన్ క్రిపోటోగ్రఫీ అనే అంశంపై వీరికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. జిల్లా వాసికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.


డాక్టరేట్ అందుకుంటున్న ఎస్‌డిఆర్ ఆకాంక్ష కళాశాల అధ్యాపకుడు

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని వాడాల గ్రామానికి చెందిన రాము నాయక్ (29) భార్య కాపురానికి రాలేదని మనస్థాపానికి గురై పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుడి తండ్రి కోటయ్య నాయక్ తెలిపిన వివరాల మేరకు.. వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన కళ్యాణి బాయితో 2017లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. భార్య పుట్టింటికి వెళ్లి రాకపోవడంతో మనస్థాపానికి గురైన రాము నాయక్ ఈ నెల 29న మద్యంలో పురుగు మందు కలుపుకొని తాగాడు. వాంతులు చేసుకుంటుండగా గమనించిన చుట్టుపక్కల వారు 108కు సమాచారం ఇచ్చారు. 108లో ఆత్మకూరుకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

నంది బాలోత్సవంలో

గురురాజా విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల

జన విజ్ఞాన వేదిక సంస్థ నిర్వహించిన జిల్లా స్థాయి నంది బాలోత్సవం పోటీలలో శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను స్కూలు ఆవరణలో ఆయన శనివారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో వక్తృత్వం సీనియర్ విభాగంలో ఏ.తారకేశ్వర్ ప్రథమ బహుమతి, జూనియర్స్ విభాగంలో జి .సాయి వర్షిని ప్రథమ బహుమతి, చిత్రలేఖనం జూనియర్స్ విభాగంలో పి. ధరణిధర్ రెడ్డి ద్వితీయ బహుమతి, పద్య పఠనం జి.గాయత్రి ప్రథమ బహుమతి, తెలుగులో మాట్లాడదాం ఏ. తారకేశ్వర్ ప్రథమ బహుమతి, క్లాసికల్ డాన్స్ జూనియర్స్ విభాగంలో పి.సరయు ప్రథమ బహుమతి, సీనియర్స్ విభాగంలో సిహెచ్ .త్రివేణి తతీయ బహుమతి, ఏకపాత్రాభినయం సీనియర్స్ విభాగంలో ఎస్ .సుభాన్ ప్రథమ బహుమతి జానపద నృత్యం ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ పోటీల నందు విద్యార్థులు విజయాల కోసం శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.


విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ షేక్షావలి రెడ్డి

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - ప్యాపిలి

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయిన రూ. 3 లక్షల 45 వేలు చెక్కులను లబ్ధిదారులకు శనివారం వైసిపి కార్యాలయంలో జడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ బువనేశ్వర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, బోరెడ్డి రఘు, రాజా మురళి, పర్వతం మధు తదితరులు పాల్గొన్నారు.

షటిల్ క్రీడను అభివృద్ధి చేస్తాం : చైర్మన్

ప్రజాశక్తి - డోన్ : షటిల్ క్రీడను అభివృద్ధి చేస్తామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శనివారం డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న బుగ్గన శేషారెడ్డి మెమోరియల్ ఇండోర్ స్టేడియంలో ఆడుదాం-ఆంధ్రలో భాగంగా బ్యాడ్మింటన్ ఆటల పోటీలను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు క్రీడలు మానసిక ఉత్సాహానికి ఉల్లాసానికి ఎంతో దోహదపడ తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ నాగేంద్ర, వ్యాయమ ఉపాధ్యాయులు, మునిసిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

వినూత్నంగా అంగన్‌వాడీల నిరసన

5వ పేజీ తరువాయి.. కార్యాలయం నుండి పాత బస్టాండ్ మీదుగా బనగానపల్లె రైల్వే గేట్ సమీపంలో గల నాలుగవ సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సచివాలయ కార్యదర్శి రవితేజకు అంగన్వాడి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్కె. నాగలక్ష్మి గుల్జార్బి ఇలా ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, వైవి వెంకటేశ్వర్లు, అంగన్వాడీలు సరోజ, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, అంజలి, భూలక్ష్మి ,సరస్వతి, మహాలక్ష్మి, రామేశ్వరి, లక్ష్మీదేవి, శోభారాణి, మధురవాణి, వరలక్ష్మి, నారాయణమ్మ ,హసీనా, రోజా పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ దీక్ష శిబిరంలో 19 సంఖ్య ఆకారంలో కూర్చుని నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు రత్నమయ్య, రాజు, అంగన్వాడి యూనియన్ నాయకులు వెంకటరమణ, ఆనందమ్మ, వసంత, శ్యామల, అంగన్‌వాడీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** వైసిపి ప్రభుత్వంలో మహిళలకు గౌరవం లేదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా షేభారాణి పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న దీక్షలు 19వ రోజుకు చేరుకున్నాయి. అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా సచివాలయం-3లో సిబ్బందికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, సభ్యులు రమాదేవి, వరలక్ష్మి, మల్లేశ్వరి, శశికళ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు యుటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు సత్య ప్రకాష్, మండల అధ్యక్షులు ప్రతాప్, నాయకులు దస్తగిరి తదితరులు సంఘీభావం తెలిపారు. **పాణ్యం :** అంగన్వాడి వర్కర్స్ సమస్యల పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్, ఎస్సీ క్రిస్టియన్ సెల్ నంద్యాల నియోజకవర్గ అధ్యక్షులు దువ్వాడ భాస్కర్‌లు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ మండల నాయకురాలు వెంకటమ్మ, మాబునిస, విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** తాసిల్దార్ కార్యాలయం నుంచి అంగన్‌వాడీలు ర్యాలీగా సచివాలయం వరకు వెళ్లి సచివాలయ పంచాయతీ కార్యదర్శి అధికారి భాస్కర్ రావుకుకు వినపత్రం సమర్పించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు పద్మావతి, భాగ్యలక్ష్మి, శ్రీదేవి, ప్రభావతి, సిఐటియు జిల్లా నాయకుడు పి దావీదు తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు రిలే నిరాహార దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అంగనవాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకురాలు కవిత, వాణి, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, వెంకటలక్ష్మి, లక్ష్మి, ప్రియాంక, ప్రమీల, రవణమ్మ, అరుణ, సిఐటియు నాయకులు సురేంద్ర, గణపతి, మా భాష, వీరన్న తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు ఏపీ ఎంఎఫ్ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా పాత్రికేయులు, ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సాజిద్ భాష, రాజశేఖర్, ఫక్రుద్దీన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్, దినేష్‌లు మద్దతు తెలియజేశారు. **పాములపాడు :** పాములపాడులో అంగన్వాడీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి వినతిపత్రం అందజేశారు. అనంతరం సచివాలయం వరకు ర్యాలీగా వెళ్లి సచివాలయ ఉద్యోగస్తులు తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు సామన్న, వెంకటేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, నాగ మద్దమ్మ, నాగమణి, రవణమ్మ బాయ్, శ్రీలత, అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు 19వ రోజు సమ్మెను కొనసాగించారు. అంగన్వాడీలు సంధ్య, రాణి, భూలక్ష్మి, రాజి, రాజేశ్వరి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. మిగిలిన టీచర్లు, ఆయాలు శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పచ్చి గడ్డి, ఆకులు తింటూ నిరసనను తెలియజేశారు. అనంతరం రుద్రవరం సచివాలయానికి వెళ్లి సచివాల అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. అంగన్వాడి నాయకురాలు పద్మ, బిబి, మనోజ తదిరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** మిడ్తూర్‌లోని ఆర్‌టిసి బస్టాండ్‌లో అంగన్వాడీలు ఆర్టీసీ బస్సుల అద్దాలు తుడుస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు డి సుబ్బమ్మ, జి లక్ష్మి కుమారి, వ్యకాస జిల్లా నాయకులు పకీరు సాహెబ్, టి.ఓబులేసు, సిఐటియు మండల నాయకులు వెంకట శివుడు, జి లింగస్వామి, యూనియన్ నాయకులు శారదమ్మ, భువనేశ్వరి, డి నారాయణమ్మ, ఉమాదేవి, సుబ్బమ్మ, శైలజ, హరిప్రియ, మహబూబ్ బి, డి.రాధిక, కె.రాధిక, సంజమ్మ, వ్యకాసం మండల నాయకులు సుజ్ఞానం పాల్గొన్నారు, **శ్రీశైలం ప్రాజెక్ట్ :** అంగన్వాడీ వర్కర్లు సమ్మె శిబిరం నుండి ర్యాలీగా బయలుదేరి సచివాలయం(2) దగ్గర ధర్నా నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు కాశమ్మ, రవణమ్మ, ఏఐటియుసి నాయకులు డి.ఓబులయ్య, ఐఎఫ్‌టియు నాయకులు వై.ఆశీర్వాదం మాట్లాడారు. అనంతరం సచివాలయ సిబ్బంది లావణ్యకు వినతి పత్రం అందజేశారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న 6వ సచివాలయం వరకు అంగన్‌వాడీలు ర్యాలీగా వెళ్లి మదార్ బి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు, మండల నాయకుడు కొంగర వెంకటేశ్వర్లు, సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, మండల కార్యదర్శి నాగన్న, రైతు సంఘం నాయకుడు రామిరెడ్డి, లక్ష్మీ , వెంకటలక్ష్మి, ఉమాదేవి, పుష్పలత, హరిత, తదితరులు పాల్గొన్నారు. జూపాడుబంగ్లాలో తాసిల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా సచివాలయం వరకు అంగన్‌వాడీలు ర్యాలీగా వెళ్లి సచివాలయ అధికారి సామేల్‌కు వినపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు వెంకటరమణమ్మ, ప్రసన్న అధ్యక్షత వహించారు. వ్యకాసం జిల్లా నాయకులు ఎం.కర్ణ, సిఐటియు నాయకురాలు పద్మావతి, శ్రీదేవి, అంగన్‌వాడి టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అనేక యాప్ లు ప్రవేశపెట్టి పని ఒత్తిడికి గురి చేస్తోందని, ప్రభుత్వ వేధింపులతో చచ్చిపోతున్నామని సిఐటియు నాయకులు పద్మావతి, నాగమణి, వసంత, వై పద్మావతి, ఏఐటియుసి సంఘం నాయకులు చంద్రకళ, వహీదా, ఇందుమతిలు తెలిపారు. చాగలమర్రిలోని అంబేద్కర్ సర్కిల్ ఎదుట దీక్షా శిబిరంలో అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, మెడకు ఉరి తాళ్ళు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. నాయకురాలు సంజీవమ్మ, రజిని, నాగమణి, రామసుబ్బమ్మ, పద్మావతి, హసానమ్మ, హసీనా, రహమత్, సుజాత, గుర్రమ్మ, గౌరీ, మేరీ జ్యోతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** అంగన్వాడీలు తహసీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్, అరుగులు దగ్గర నుండి గ్రామపంచాయతీ దగ్గర ఉన్న సచివాలయం 1 దగ్గరకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వి.నాగ మోహన్, టి. శ్రీనివాసులు అంగన్వాడి సెక్టార్ నాయకురాలు భాగ్యలక్ష్మి, సుమిత్రమ్మ, కుమారి, రవణమ్మ, అనిత మాట్లాడారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, తాలూకా యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రాజ్యలక్ష్మి, పెద్దక్క, ముంతాజ్ మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, ప్రసాద్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



జూపాడుబంగ్లా సచివాలయ అధికారికి వినతి అందజేస్తున్న దృశ్యం


రుద్రవరం : పచ్చిగడ్డి, ఆకులు తింటూ నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు


బనగానపల్లె : మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు


మిడుతూరు : బస్సు అద్దాలు తుడుస్తూ అంగన్‌వాడీలు నిరసన


చాగలమర్రి : ఉరితాళ్ళతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు


డోన్ : మాట్లాడుతున్న నాయకులు